www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 26 అక్టోబర్ 2025



పలమనేరులో భారీ వర్షం

చెరువును తలపిస్తున్న ఆర్టీసీ బస్టాండ్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులో శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఉన్నట్టుండి అతి భారీ వర్షం కురిసింది దీంతో ఆర్టీసీ బస్టాండ్‌లోకి వరదనీరు చేయడంతో బస్టాండ్ ఆవరణం చెరువును తలపించింది. నీటిలో ప్రయాణికులు నడవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. ఆటోలు, టూ వీలర్స్, బస్సులు పోవడానికి చాలా ఇబ్బందికరంగా మారింది.



వర్షపు నీటితో నిండిన పలమనేరు బస్టాండ్

వీడని వాన

- జిల్లాను ముంచేస్తున్న వరుస వర్షాలు
- మరో మూడు రోజులు వానే..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

వర్షం వీడనంటోంది.. తుఫాను, వాయుగుడం, అల్పపీడనం ఇలా వరుస వానలతో జిల్లా తడిసి ముద్ద అవుతోంది... సెప్టంబర్ - అక్టోబర్ నెలలో కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు నిండుకుండలను తలపిస్తున్నారు. శని, ఆది, సోమవారాల్లో జిల్లాలో భారీ నుంచీ అతిభారీ వర్షాలకు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఎడతెరిపి లేని వర్షాలతో జిల్లాలో వాణిజ్య, ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. పంటనష్టం ఏ మేరకు జరిగిందనే విషయాన్ని ఉద్యానవన శాఖ అంచనా వేస్తోంది. నైరుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం చెన్నై వద్ద కేంద్రీకృతమై తుఫానుగామారి ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం, విశాఖపట్నం వద్ద కేంద్రీకృతం అయ్యే అవకాశమున్నట్లు వాతావరణశాఖ అంచనా వేస్తోంది. తుఫాను ప్రభావంతో రాయలసీమ జిల్లాపై ప్రభావం చూపే అవకాముంది. సముద్ర తీరంలోని జిల్లాలో భారీ నుండీ అతిభారీ వర్షాలు కురిసే అవకాముంది. ఈ లెక్కన చిత్తూరు జిల్లాలో రానున్న మూడు రోజులు ఈదురు గాలులతో కూడున్న వర్షాలు కురిసే అవకాశముంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్, చిత్తూరు నగర పాలక సంస్థలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లను కొనసాగిస్తున్నారు. అత్యవసర సమయాల్లో సాయం కోసం కలెక్టరేట్ కంట్రోల్ నెంబర్ 94910 77325, 0857 2242777 నగర పాలక సంస్థ కంట్రోల్ నెంబర్ 98499 07885 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

దినదిన గండంగా దినసరి కూలీలు...

వరసుగా కురుస్తున్న వానలతో పనులు లేక దినసరి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవన నిర్మాణ కూలీలు, తోపుడు రిక్షా కార్మికులు, వీధి విక్రయదార్ల పరిస్థితి



అత్యంత దారుణంగా ఉంది. పనిచేస్తే తప్ప పూటగడవని దినసరి కూలీలు వర్షాల కారణంగా పనులు లేక పస్తుంలుంటున్నారు. కార్మికశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు 6వేలకు పైగా ఉన్నారు. వీధి విక్రయదార్లు, తోపుడు బండ్లపై విక్రయించేవారు ఇంచుమించూ 700 మంది ఉంటారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు భవన నిర్మాణ పనుల కోసం పరిసర ప్రాంతాల నుండీ రోజుకు 300 నుండీ 400 మంది వస్తుంటారు. ఎడతేరిపి లేని వర్షాల కారణంగా పనులు లేక ఉదయాన్నే పనిప్రదేశాలకు వచ్చి పనులు లేక అల్లాడుతున్నారు. దాదాపుగా 15 రోజులు పనులు లేక ఇబ్బంది పడుతున్నట్లు భవన నిర్మాణ కార్మికులు చెబుతున్నారు. పనులు లేక ఇబ్బంది పడుతున్న తమకు ప్రభుత్వం ఉచితంగా నిత్యవసరాలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆకాశంలో అందాల హరి విల్లు..

ప్రజాశక్తి - రామకుప్పం



ప్రస్తుతం తుఫాన్ కారణంగా రామకుప్పం మండలంలో వారం రోజులుగా గ్రామాల్లో ఆశాజనకంగా వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారం సాయంత్రం వరకు చల్లటి గాలులు వీస్తూ మేఘాలు కమ్ముకొని వర్షపు జల్లుల కురిసాయి. అనంతరం ఆకాశంలో రంగు రంగుల అందాల హరి విల్లు (ఇంద్ర ధనుస్సు)కొన్ని నిముషాల పాటు కనిపించింది.

కుప్పంలో విషాదం

గోడ కూలి పారిశుద్ధ్య కార్మికుడు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- మృతుడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన శివయ్య
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్సీ, కడ పీడీ
- మృతుడి కుటుంబానికి రూ.8 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కడా పీడీ

ప్రజాశక్తి- కుప్పం: కుప్పంలో శనివారం విషాద ఘటన చోటు చేసుకుంది. మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తున్న సమయంలో గోడ కూలి నలుగురు పారిశుద్ధ్య కార్మికులు గాయపడగా ఒకరు మృతి చెందారు. కుప్పం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో మురుగునీటి కాలువను 15 మంది కార్మికులు శుభ్రం చేసేందుకు కాలువలో దిగగా ఒక్కసారిగా కాలువ పైనున్న గోడ కూలి కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆటోలో ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో ఒకరు మృతి చెందారు. మృతుడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన శివయ్య (54)గా గుర్తించారు. అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన సురేష్, వెంకటేష్, హజరతయ్య తీవ్రంగా గాయపడ్డారు.



మృతుడు శివయ్య

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్సీ, పీడీ

గోడకూలి గాయపడ్డ ముగ్గురు క్షతగాత్రులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పీడీ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ మునిరత్నం మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రులకు రిఫర్ చేయాలని, క్షతగాత్రులకు అయ్యే వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని వారు స్పష్టం చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియా

కుప్పంలో మురుగునీటి కాలువ శుభ్రం చేస్తూ గోడకూలి మృతుడు శివయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.5లక్షలు, తెలుగుదేశం పార్టీ తరపున రూ.3 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, కడ పీడీ వికాస్ మర్మత్ ప్రకటించారు. అదేవిధంగా గాయపడ్డ క్షతగాత్రులకు వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించడంతోపాటు రూ.50వేలు ఎక్స్గ్రేషియా ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఘటనపై ఆరా తీసిన సీఎం

కుప్పంలో గోడకూలి ఒకరు మృతి చెందగా, ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు టిడిపి నేతలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మతుడి కుటుంబంతోపాటు క్షతగాత్రులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

అల్లుడుతో వచ్చి అనంత లోకాలకు..

కుప్పంలో గోడకూలి మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు శివయ్య తన అల్లుడుతో వచ్చి అనంత లోకాలకు వెళ్లిపోయాడంటూ పారిశుద్ధ్య కార్మికులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన శివయ్య నెల్లూరుకు చెందిన తన అల్లుడితో పారిశుద్ధ్య పనులు చేసేందుకు కుప్పం వచ్చాడు. శనివారం జరిగిన ప్రమాదంలో శివయ్య మతి చెందాడు. ఈ ఘటనపై కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి మతదేహానికి కుప్పం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. మృతదేహాన్ని ఆళ్లగడ్డకు తరలించేందుకు టిడిపి నేతలు ఏర్పాట్లు చేశారు.

కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలి: సిఐటియు

కాలువలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులపై గోడ పడడంతో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడడం దురదృష్టకరమని, మరణించిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్రేస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా ఇలాంటి పనులు చేసే క్రమంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, అధికారులు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తే ఎలాంటి సమస్య రాదని అన్నారు. ఉపాధి కోసం బయట ప్రాంతాలనుంచి ఇలా ప్రాణాలు కోల్పోవడం వారి కుటుంబం వీధిన పడుతుందని వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.



ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న తోటి కార్మికులు

రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా వరదలు, భారీ వర్షాల విపత్తు నిర్వహణపై జిల్లా ఎస్పీ తుషార్ డూడీతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, మండల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చిత్తూరు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఆటోలో మైకల ద్వారా, దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లాస్థాయి అధికారులకు ఎప్పటికి అప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాట్లను ప్రతి మండల స్థాయిలో చేసుకోవాలని, ముందస్తుగా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ మండల స్థాయి అధికారులకు తెలిపారు. చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వర్షం కారణంగా డ్రైనేజ్ సమస్యలు తలెత్తుకోకుండా వెంటనే పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. తేనేబండ వద్ద నీవానది ఉధతంగా ప్రవహించింది చిత్తూరు కాణిపాకం రోడ్డులో సంతపేట వద్ద కాలవలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108, 104, వాహనాలతో డ్రైవర్లు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది 24/7 విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గుంతలు, కాలువలు, వాగులు వంతెనలు వద్ద అధికంగా ప్రవహించే ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో నాళాలలో గుంత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో, వాహనాల మళ్లింపు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు ఇతర సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించే అవకాశం ఉన్న జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కూడా తెలియజేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ మోహన్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన పీహెచ్‌సీ వైద్యులు



పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఓ సుధారాణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పీహెచ్సీ వైద్యులు సమ్మెను విరమించి శనివారం డిఎం అండ్ హెచ్ఒను డాక్టర్ సుధారాణిని కలిసి విధులకు హాజరయ్యారు. పీజీ మెడికల్ ఇన్-సర్వీస్ కోటా కొనసాగింపు, ఉద్యోగ సర్వీసు వ్యవహారాలపై సానుకూల ఉత్తర్వుల కోసం గతనెల 28 నుంచి పీహెచ్‌సి వైద్యులు ఆందోళనలు చేపట్టారు. ఈ నెల 3 నుంచి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి సత్యకుమార్‌ను పీహెచ్సీ వైద్యుల సంఘం, ఏపీ వీవీపీ వైద్యుల సంఘం (జేఏసీ) నేతలు రవీంద్ర నాయక్, వినోద్, కిషోర్, రోహిత్, జయప్రకాష్, వివేక్, అజయ్, ఇతరులు కలిసి, అపరిష్కృత డిమాండ్లను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. చర్చల అనంతరం మంత్రి సత్యకుమార్ 2025-26 విద్యా సంవత్సరంలో పీజీ మెడికల్ ఇన్ సర్వీసు కోటాను 20శాతం, 2026- 27లో 15 శాతం కోటాను సాగించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. గతంలో అమల్లో ఉండి.. నిలిచిన డీఎన్బీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే విషయంలోనూ మంత్రి సానుకూలంగా స్పందించారు. ట్రైబల్ అలవెన్స్, టైం బౌండ్ పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్బన్ సర్వీస్ ఎలిజిబులిటీ ఐదేళ్లకు కుదింపు, ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పినట్లు నేతలు చెప్పారు. సర్వీసులోనికి రాకముందే డిప్లొమా చేసిన వారికి అదే స్పెషాల్టీ కోర్సుల్లో ప్రవేశాలు పొందే వీలు (ఈఓఎల్)ను కల్పించే విషయాన్ని, కోవిడ్ హయాంలో వేతనాలు అందని వారికి కూడా న్యాయం చేస్తామని మంత్రి చెప్పారన్నారు. వైద్యుల సర్వీసు వ్యవహారాలపై జరిగే నిర్ణయాల్లో సంఘా'ల వారిని భాగస్వాములను చేస్తామని తెలిపారు. దీనిపై సభ్యులతో చర్చించిన అనంతరం సమ్మెను విరమించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తమ ఆందోళనల ద్వారా ప్రజలకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారం పట్ల మంత్రి సానుకూలంగా స్పందించడంపై నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తామని డిఎంహెచ్ఓకి హామీ ఇచ్చారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వివిధ రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మీరు స్ట్రైక్‌లో ఉన్నందున చాలా తక్కువ నమోదు కావడం జరిగిందని, కావున వీటన్నింటినీ ప్రతిరోజు క్షేత్రస్థాయి సిబ్బందితో మానిటర్ చేస్తూ నూరు శాతం తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.

పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు



పోలీసు స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిశర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అనంతరం పలమనేరులోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, బాలికల భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిభావంతులైన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. పలమనేరు సబ్-డివిజన్ డీఎస్పీ దేగల ప్రభాకర్, అర్బన్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్, ఎస్ఐ లోకేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ వ్యవసాయ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం



పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో పెరుమాళ్ళపల్లి రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందజేశారు. రైతులకు అవసరమైన బ్రష్ కట్టర్, పవర్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, పవర్ వీడర్‌లను అందించారు. మాజీ ఎంపిటిసి మురళి మోహన్, సర్పంచ్ శశి ఆనందరెడ్డి, ఎంపీటీసీ విజయశేఖర్‌రెడ్డి, సెరికల్చర్ ఆఫీసర్ గణేష్, టెక్నిక్ ఆఫీసర్ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు.

203 అదనపు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు: డీఆర్ఓ



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్లెయిమ్‌ల పరిష్కారం వేగవంతంగా చేయడం జరుగుతున్నదని డీఆర్ఓ కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని డీఆర్ఓ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ -2026లో భాగంగా పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్లు ఉండగా వీటిలో 8 పోలింగ్ స్టేషన్‌లను పాత భవనాలు, కూలిపోయిన భవనాల నుండి కొత్త భవనాలకు మార్పు చేయగా మరో 68 పోలింగ్ స్టేషన్‌ల పేర్ల మార్పు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1500 మందికి మించి ఉన్న పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో అదనంగా పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటు చేయడం జరిగిందని, భౌగోళిక పరిస్థితులు దష్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారు. వీటికి సంబంధించి 203 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనితో మొత్తం 1,979 పోలింగ్ స్టేషన్‌లకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 15,74,277 మంది ఓటర్లు ఉండగా ఇందులో 77,4244 మంది పురుషులు, 79,9961 మంది మహిళలు, 72 మంది హిజ్రాలు ఉన్నారని తెలిపారు. క్లెయిమ్‌ల పరిష్కారానికి సంబంధించి ఈసిఐ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న నేపథ్యంలో జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 28364 క్లెయిమ్‌లు అందగా ఈఆర్ఓ బిఎల్ఓల సమన్వయంతో 22,127 క్లెయిమ్‌లు పరిష్కరించామని, 5694 క్లెయిమ్‌లను తిరస్కరించామన్నారు. 2025 మూడవ త్రైమాసికం జూలై నుండి సెప్టెంబర్ 3,545 మందిని కొత్తగా చేర్చడం జరిగిందని, మరణించిన, రెండవసారి నమోదైన, శాశ్వతంగా వలస వెళ్ళిన 1,051 మందిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం ఆర్‌డిఓలు శ్రీనివాసులు, అనుపమ, భవానీ, శ్రీనివాస్ రాజు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ పరదేశి, బిజెపి అట్లూరి శ్రీనివాసులు, వైసిపి ఉదయ్‌కుమార్, ఆమ్‌ఆద్మీ పార్టీ బాలసుబ్రమణ్యం, బిఎస్‌పి సురేంద్ర పాల్గొన్నారు.

14,15 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు



మాట్లాడుతున్న సిఐటియు ఉపాధ్యక్షులు గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నవంబర్ 14, 15తేదీల్లో రెండు రోజులపాటు పలమనేరులో జరిగే సిఐటియు 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని శనివారం చిత్తూరులో సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ ఐక్య పోరాటాల రథసారథిగా ఉన్న సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాలలో జరిగిన పోరాటాల అనుభవాలను సమీక్ష చేసి భవిష్యత్తు పోరాటాలకు పదును పెడతామని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ, ఆశ, వీవోఏ, మధ్యాహ్న భోజనం, మున్సిపల్, పంచాయతీ కార్మికులు, ఆటో, హమాలీ భవన నిర్మాణ కార్మికులు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి పెద్ద ఎత్తున సిఐటియు పోరాటం చేస్తున్నదని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్లో విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలకు జిల్లా నుంచి అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. మహాసభల సందర్భంగా జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక తీర్మానాలు చేస్తామని ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన కమిటీని ఎన్నుకొని సమస్యలు పోరాటాలకు నూతన కమిటీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాజశేఖర్, శ్రీధర్ బాబు, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.సర్కార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఆఫీజ్ వారి అధ్యక్షతన వక్ఫ్ భూముల కంప్యూటరీకరణపై జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిన్నారెడ్డి, చిత్తూరు ఎపిఎస్ఎంఎఫ్ సిఈడి హరినాథ్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్‌లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.సర్కార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదులకు సంబంధిత ముత్తవల్లి ప్రెసిడెంట్లు, జిల్లాలోని అన్ని పార్టీలకు చెందిన ముస్లిం నాయకులకు వక్ఫ్ భూముల వివరాలు ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేయు ప్రక్రియను వివరించారు. జిల్లాలో వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్స్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించామన్నారు. ఆన్లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. సమావేశంలో జిల్లాకు చెందిన వక్ఫ్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టు సాగుపై రైతులు దృష్టి పెట్టాలి: ఎమ్మెల్సీ



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ప్రాంతం పట్టు సాగుకు అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉందని ఇక్కడ రైతులు పట్టు సాగుపై మరింత దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సెరికల్చర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో 6690 ఎకరాల్లో పట్టు సాగు జరుగుతుందని దీన్ని 15వేల ఎకరాలకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారులకు సూచించారు. పట్టు రైతుల సమస్యలను సీఎం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంసి ఛైర్మన్ జిఎం రాజుతో పాటు కమిటీ డైరెక్టర్లు, సెరికల్చర్, ఉపాధి హామీ అధికారులు పట్టు రైతులు పాల్గొన్నారు.

త్వరలో డాక్టర్ల పోస్టుల భర్తీ

డిసిహెచ్ఎస్ పద్మాంజలి దేవి



వైద్యశాలలో వార్డులను పరిశీలిస్తున్న డిసిహెచ్ఎస్

ప్రజాశక్తి- సోమల (సదుం): త్వరలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని డాక్టర్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు డిసిహెచ్ఎస్ పద్మాంజలి దేవి తెలిపారు. శనివారం ఆమె మండల కేంద్రమైన సదుంలోని 50 పడకల వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశల అంతా తనిఖీ చేసి వార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రోగుల పట్ల సహృదయంతో మెలగాలని ఆదేశించారు. వైద్యశాలకు రోగులు వచ్చేందుకు చొరవ చూపాలన్నారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని త్వరలో వైద్యశాలకు తిరిగి తెప్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డైట్‌ను తనిఖీ చేశారు. రోగులకు సరిపడా డైట్‌ను పెట్టాలని మంచి భోజనాన్ని అందజేయాలని ఆదేశించారు. డైట్ సక్రమంగా పెట్టకపోతే తొలగిస్తామని హెచ్చరించారు. వైద్యశాల సూపరింటెండెంట్ రాజు వైద్యాధికారి పుష్పకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర దూదేకుల నూర్ బాషా సంక్షేమ సంఘం

జిల్లా అధ్యక్షులుగా నూరేషా

ప్రజాశక్తి - రొంపిచర్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దూదేకుల, నూర్ బాషా సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా రొంపిచెర్ల మండలానికి చెందిన గుమ్మడూరు నూరేషాను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్ బాజీ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర దూదేకుల నూర్ బాషా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల నూర్ బాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కషి చేయాలన్నారు. సంఘ సభ్యుల అభివద్ధికి సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు.

టిడిపిలో చేరిన 20 కుటుంబాలు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం మిట్టపల్లి పంచాయతీకి చెందిన 20 కుటుంబాలు శనివారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, మండల అధ్యక్షుడు రాజగోపాల్ సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైసీపీని వీడి టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువాతో స్వాగతం పలికారు. కుప్పం అభివద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని అభివద్ధిలో భాగం అవ్వాలని వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇతర పార్టీల నుండి టిడిపిలో చేరే వారిని స్వాగతిస్తున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, కడా సలహా మండలి సభ్యులు రామచంద్ర, ఏఎంసి వైస్ చైర్మన్ శరవణ, సింగిల్ విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, లీలా వెంకటేష్, హైదర్ వలీ, చలపతి, సర్పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

1న దళితుల ఆత్మగౌరవ నిరసన

ప్రజాశక్తి- కుప్పం: ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన చేపట్టడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, ఎంఎస్‌పి నేత వెంకటేష్ తెలిపారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి నివసిస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకష్ణ మాదిగ ఆదేశాలతో నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ప్రదర్శన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గం నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పాపన్న, మండల అధ్యక్షులు రాజేష్, ఎంఎస్‌పి అధ్యక్షులు జయప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు పలని, రమేష్, వెంకటేష్, శంకర్, గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి- సోమల (సదుం): సదుం మండల కేంద్రంలోని స్థానిక ఎంజెపి గురుకుల పాఠశాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 5 నుంచి 15 సంవత్సరాల నిండిన వారికి ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ పెండింగ్ ఉన్న విద్యార్థుల కోసం శనివారం ప్రత్యేకంగా ఆధార్ బయోమెట్రిక్ (వేలిముద్రలు ఐరిస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధార్ అప్డేట్ కోసం పలు పాఠశాలల నుంచి విద్యార్థుల హాజరై ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామోదర మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, విద్యార్థులు ఆన్లైన్లో ఎలాంటి పొరపాటు లేకుండా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కచ్చితంగా చేసుకోవాలని తెలియజేశారు. ఎంజెపి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజ, మండల పరిషత్ ఏఓ సుకన్య, బూరగమంద హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కరీముల్లా, సదుం పంచాయతీ సెక్రెటరీ సురేష్, వెల్ఫేర్ ఆఫీసర్ నటరాజ, మహిళా పోలీస్ భార్గవి, లోహిత, సిఆర్‌పి అంజమ్మ, డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

3న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తే నవంబర్ 3న కార్మికులు చేపట్టనున్న నిరవధిక సమ్మెను విరమిస్తామని లేనిపక్షంలో 3 నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. శనివారం సమ్మె జయప్రదం చేయాలంటూ చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి మున్సిపల్ కార్మికులు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు ఎస్ నాగరాజు, విసి గోపీనాథ్, కే.మణి, కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన 'కరణం కుటుంబం'

31న కరణం విజయ కుమార్ ఉద్యోగ విరమణ



ప్రజాశక్తి- పలమనేరు: ఉపాధ్యాయ వత్తిలో అంకిత భావం, ప్రధానోపాధ్యాయ బాధ్యతలో నైపుణ్యం, సహోద్యోగుల పట్ల గౌరవం, సహకార భావం, ఆత్మవిశ్వాసం, ఆదర్శనీయ వ్యక్తిత్వం, ఎందరికో మార్గదర్శకులు కరణం విజయ కుమార్. పలమనేరు మండలం, పెంగర గుంట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా కరణం విజయ కుమార్‌కు పలువురు ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ కరణం విజయ్ కుమార్ అనే తాను 7.10.1963 సంవత్సరంలో చిత్తూరు జిల్లా పలమనేరు మండలం మండిపేట కోటూరు గ్రామంలో మునస్వామి పిళ్ళై, మీనాక్షమ్మకు జన్మించానని, తండ్రి మునస్వామి పిళ్ళై వత్తిరీత్యా ఉపాధ్యాయుడు కావడంతో తనికీ మంచి ఉన్నత విద్యలు చదివి తండ్రి లాగానే ఉపాధ్యాయ వత్తిలో రాణించాలని చిన్ననాటి నుంచే ఉండేదని ఆవిధంగా తాను విద్యార్థులను తీర్చిదిద్దానని తెలిపారు. తన ప్రాథమికొన్నత విద్యను మండిపేట కోటూరులోనే పూర్తి చేశానిని, 8, 9, 10 తరగతిలను గంగాధర్ నెల్లూరు మండలం కొత్తపల్లి మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, ఇంటర్మీడియట్ విద్యను చిత్తూరులోని బిఎస్ కన్నన్ జూనియర్ కాలేజీలోను పూర్తి చేసినట్లు తెలిపారు. బీఎస్సి డిగ్రీ పట్టా, బీఈడీను కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌లోని ఫస్ట్ గ్రేడ్ కాలేజీలో పూర్తి చేశానన్నారు.

1988 మార్చి 23న స్పెషల్ టీచర్‌గా ఉపాధ్యాయ వత్తిలో గంగవరం మండలం నిడిగుంట పంచాయతీ బత్తనపల్లి ప్రాథమిక పాఠశాలలో చేరానని, అదే సంవత్సరం రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ టీచరుగా ఉద్యోగోన్నతి పొంది కుప్పం కంచి బందార్లపల్లిలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో సెకండ్ గ్రేట్ టీచరుగా చేరి 14.8.1992 సంవత్సరం వరకు కొనసాగినట్లు తెలిపారు. 9.2.1992లో జిల్లా పచ్చికాపలంకు చెందిన ఉపాధ్యాయురాలు టిఆర్ సరస్వతీ దేవిని పెళ్లి చేసుకున్నానని తెలిపారు. అక్కడి నుంచి గంగవరం మండలం కల్లుపల్లి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేశారని, 1994 ఆగస్టులో తన సొంత గ్రామం మండిపేట కోటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా చేరి 1998 వరకు కొనసాగినట్లు తెలిపారు. అనంతరం రామకుప్పం మండలం పంద్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పై పనిచేసినట్లు తెలిపారు.

2000 నుంచి 2006 సంవత్సరం వరకు బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 2006 నుండి 2011 వరకు తిరిగి కల్లుపల్లిలో స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా, 2011లో హెడ్మాస్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది తీర్థం జిల్లా పరిషత్ హైస్కూల్లో చేరానని, 2015నుంచి 2023 సంవత్సరం వరకు పలమనేరు మండలం కొలమాసనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేసి, పలమనేరు మండలం పెంగరగుంటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా కొనసాగుతూ ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సైన్స్ డే సందర్భంగా సైన్స్ ప్రదర్శనశాలలో అత్యుత్తమ అత్యుత్తమ బహుమతులు పొందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పిల్లలకు విజ్ఞాన శాస్త్రం, ఉపగ్రహాలు అర్థమయ్యే విధంగా పాఠశాల ఆవరణలో పీఎస్ఎల్వీ ఉపగ్రహం నమూనాను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తనకు ఇద్దరు కుమారులు 1. కేవీ మనోజ్ కుమార్, సిఎ చదివి హైదరాబాదులో ఉద్యోగ రీత్యా స్థిరపడ్డారు. 2. కెవీ హర్ష కిరణ్ సిఎ చదివి బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు. తాను ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కాలంలో అనేక అవార్డులు రివార్డులు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దం చాలా తృప్తినిచ్చిందని తెలిపారు.

మంచు దుప్పట్లో బంగారుపాళ్యం



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బంగారుపాళ్యంలో ఉదయం 7గంటలు అవుతున్నా వీడని మంచు. ఈ మంచి వలన దారి కనిపించక వాహనదారులతోపాటు పాదచారులు ఇబ్బందులు పడ్డారు. గత వారం రోజులుగా కురిసిన వర్షం. రెండు రోజులు పాటు విరామం ఉంది. శనివారం ఉదయం విపరీతమైన మంచి కురవడంతో వాహనాలకు రోడ్డు కనబడక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తెలుగు అధ్యాపకుడి పోస్టుకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చౌడేపల్లి : మండల కేంద్రమైన చౌడేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడి పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 27న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. అభ్యర్థి ఎంఏ తెలుగులో 50శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు వాటి జిరాక్స్‌లు తీసుకురావాలన్నారు.

కత్రిమ మేధస్సు పై అవగాహన

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం మధర్ తెరిసా విద్యాసంస్థల్లో ఎంబీఏ చదువుతున్న విద్యార్థులకు శనివారం కత్రిమ మేధస్సు- ఎంబీఏ మార్కెట్ పై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ సునీల్ బాబు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బెంగళూరు హైపర్స్ టెక్నాలజీ సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ మార్కెట్లో కత్రిమ మేధస్సు ద్వారా జరగబోవు పరిణామాలు వాటిని ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై మాట్లాడి వాటి సామర్థ్యం ఎలా పెంచుకోవాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి, రెడ్డిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

35 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- రామకుప్పం: మండల కేంద్రం సమీపంలోని శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద శనివారం కుప్పం పిఈఎస్ వైద్యశాల వారు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కంటి రోగ రుగ్మతలతో బాధపడుతున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు చేశారు. 10 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. ఈ వైద్య శిబిరంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పిఈఎస్ వైద్యులు సల్మా, పురుషోత్తం, లీనా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పిల్లలకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసుల పిల్లలకు, సిబ్బందికి వక్తత్వం, వ్యాసరచన పోటీలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తతీయ బహుమతి రూ.2వేలు త్వరలో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేయనున్నారు.

జీడిరేవుల వంకను పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి - సోమల: మండల కేంద్రమైన సోమల నుండి నంజంపేట మార్గంలోని సరస్వతీపురం వద్ద జీడి రేవుల వంక ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఉధతంగా ప్రవహించింది. దీంతో వంకపై ప్రధాన రహదారికి అనుసంధానంగా నిర్మించిన మట్టిరోడ్డు కొట్టుకుపోవడంతో వారం రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం ఎట్టకేలకు తహశీల్దార్ మధుసూదన్ సిబ్బందితో కలసి జీడిరేవుల వంక వద్ద కొట్టుకుపోయిన వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఏడు ప్రాంతాలలో గార్గేయ నది, జీడిరేవుల వంక, సీతమ్మ చెరువు వంకలు, మొరవలు ఉధతంగా ప్రవహించి ఈ మార్గంలోని వంతెనలు వర్షాలకు కొట్టుకుపోయాయని తెలిపారు. రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగ్గు ప్రదేశాలలో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. అలాగే చెరువులు కుంటల వద్దకు చిన్నారులను వెళ్ళనీయకుండా చూడాలని, ఆయా సచివాలయాలలో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.



జీడి రేవుల వంకను పరిశీలిస్తున్న తహశీల్దార్, సిబ్బంది

'టిడిపి పుంగనూరు ఇన్‌ఛార్జి మార్పు' అంటూ పుకార్లు

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డిని మార్పు చేయడం జరుగుతుందని పార్టీలోనే మరోవర్గం పుకార్లు సష్టిస్తున్నారు. అయితే మార్పులు చేయవలసిన పరిస్థితి ప్రస్తుతం లేదని తెలుస్తుంది. సమీపిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల దష్టిలో ఉంచుకొని టిడిపిలోనే మరోవర్గం ఇలాంటి పుకార్లకు అజ్యం పోస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పుంగనూరు పట్టణంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్‌గా గెలిసి టిడిపి ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించిన డి.ప్రకాష్, తెలుగుదేశం పార్టీలో ఉన్న సీనియర్ నాయకుడు మధుసూదన్ రాయల్ పార్టీలోనే ప్రత్యేక వర్గాలను ఏర్పాటు చేసుకుని నియోజకవర్గ ఇన్చార్జి మార్పు అవసరమని ఆవర్గాల్లో కొందరు చెబుతున్నారు. సోమల మండలానికి చెందిన మధుసూదన్ నాయుడు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో బిల్డర్‌గా, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, అతనికి బాధ్యతలు ఇస్తారని ఈరోజు రేపు అధికారిక ప్రకటన వెలువడుతుందని విస్తతంగా ప్రచారంలో ఉంది.

పుంగనూరు నియోజకవర్గంపై పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ప్రత్యేక దష్టి పెట్టి మధుసూదన్ నాయుడుకు బాధ్యతలు ఇప్పించునున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే సదరు మధుసూదన్ నాయుడు పార్టీ కోసం ఏ రోజు పనిచేసిన ఆనవాళ్లు లేవని బాహటంగా విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నూతన కాలువ అనీషా రెడ్డి 2019, 2024లో చల్లా రామచంద్రారెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో ప్రచారంలో గాని, మండలం గానీ, కనీసం పంచాయతీ బాధ్యతలు తీసుకొని చేయలేదని విమర్శలు ఉన్నాయి. అలాంటిది బలమైన వైసీపీ నాయకత్వం ఉన్న పుంగనూరు నియోజకవర్గంలో ఇన్చార్జి మార్చడం చల్లా రామచంద్రారెడ్డి కంటే బలమైన వర్గం, క్యాడర్, ఆర్థిక, అండబలం ఉన్నవారు అయితేనే సరిపోతుందని అలా కాదని మార్చితే పార్టీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని పరిశీలకులు అంచనాలు వేస్తున్నారు. ఉన్న నాయకత్వంలో మరికొందరు పార్టీ అధిష్టానం ఎవరిని నియమించిన తమ బాధ్యతలు తాము నిర్వర్తిస్తామని చెబుతున్నారు.

విజయ వాణి పబ్లిక్ స్కూల్‌కు ఎడ్యు ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది వివిధ రంగాల్లో స్థిరపడేలా విశేషమైన కషి చేసినందుకు ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట విజయవాణి పబ్లిక్ స్కూల్‌కు ఎడ్యు ఐకాన్ అవార్డు వచ్చినట్లు కరస్పాండెంట్ వెంకటాద్రి నాయుడు తెలిపారు. విశాఖ ఎంపీ మత్తుకు మిల్లి భరత్, మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ అధ్యక్షులు మల్లా రామునాయుడు, మల్ల శ్రీవాణి, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షులు తులసీప్రసాద్, ముని ఇంటర్నేషనల్ స్కూల్స్ నిషా అధ్యక్షుడు కోలా భూషణ్, వివిధ రాష్ట్రాల ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు విద్యావేత్తలు పాల్గొన్నారు. అవార్డు పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజని, పాఠశాల సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపారు.



పంటలపై ఏనుగుల గుంపు దాడి

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం పాలెం, దేవళంపేట పంచాయతీలలో శనివారం తెల్లవారు జామున ఏనుగుల గుంపు వ్యవసాయ పంటలపై దాడి చేసి రైతులకు తీవ్రనష్టాన్ని కలిగించాయి. పులిచెర్ల మండల సరిహద్దులోని రిజర్వ్ అటవీ ప్రాంతం నుంచి బయలుదేరిన ఏనుగుల గుంపు దేవళంపేట పంచాయితీ దిగువమూర్తివారిపల్లె వద్దకు చేరుకుని పశుగ్రాసం, మామిడి చెట్లు, రాగి పంట, కొబ్బరి చెట్లను ధ్వంసం చేసి తొక్కుకుంటూ తిరిగి అడవుల్లోకి వెళ్లిపోయాయి. అటవీ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి- సోమల (సదుం): మండల పరిధిలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు సదుం ఎస్సై షేక్షావల్లి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ముందస్తు రాబడిన సమాచారం మేరకు ఎస్సై, పోలీసు సిబ్బందితో చెరుకువారిపల్లి పంచాయతీ, బాపన చెరువు మొరవ దగ్గర గల సోమశేఖర్ రెడ్డి మామిడి తోపులో తనిఖీలు చేపట్టారు. అక్కడ మామిడి చెట్టు కింద ఎనిమిది మంది లోపల బయట జూదము ఆట ఆడుతుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.72,600లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మండలంలో తమిళనాడు వాసి మృతి

ప్రజాశక్తి- చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమెనిగుంట బస్సు సెంటర్‌లో తమిళనాడుకు చెందిన వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం సైదాపేట చెన్నైకు చెందిన రామ లక్ష్మమ్మ (65) నాలుగు రోజుల క్రితం ఆమెనిగుంటకు వచ్చింది. ఎవరో యాచకరాలు వచ్చిందని స్థానికులు వద్ధురాలికి భోజన వసతులు కల్పిస్తూ వచ్చారు. ఈ క్రమంలో శనివారం బస్సు షెల్టర్‌లోనే మృతి చెందింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు వద్ధురాలితో తెచ్చుకున్న బ్యాగును తనిఖీ చేశారు. ఆ బ్యాగులో వృద్ధురాలి ఆధార్ కార్డు ఉండడంతో సదరు మృతురాలు రామలక్ష్మమ్మగా గుర్తించారు. మరో పేపర్లో సెల్ ఫోన్ నెంబర్ ఉండగా వారు ఆ నెంబర్‌కు ఫోన్ చేయగా మృతురాలు తన అమ్మ అని వస్తున్నామంటూ వారు తెలిపారు. అదే సంచిలో వెతకగా రూ.1.08లక్షలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే మూడు బ్యాంకు పాస్ పుస్తకాలు ఉన్నట్లు వారు గుర్తించారు.

కరెంట్ షాక్‌తో పాడి ఆవు మృతి

ప్రజాశక్తి- పలమనేర్ రూరల్ (గంగవరం): పలమనేరు మండలం బెంగళూరు -చెన్నై హైవే బ్రిడ్జి వద్ద టి.వడ్డూరుకు చెందిన సోమనాథం అనే రైతు ఆవు విద్యుత్ షాక్‌తో మరణించింది. రైతు ప్రతిరోజూ లాగే శనివారం పశువులను మేత కోసం తోలుకెళ్లాడు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ఆవు చనిపోయినట్లు రైతులు తెలిపారు. రూ.80వేలతో కొని మేపుకుంటూ ఆవుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఆవు మృతి నష్టపోయామని విచారం వ్యక్తం చేశారు.

సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వీధి సమస్యను పరిష్కారించాలని కోరుతూ శనివారం మొగిలి గ్రామానికి చెందిన యానాదులు తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మొగిలి గ్రామం నుంచి కొత్తగా నిర్మించిన హైవే వరకు ఉన్న పాత వీధిలో ప్రభుత్వం సిసి రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వీధిని శుభ్రం చేస్తున్న యానాదులు, పంచాయతీ కార్యదర్శి గణపతిపై అదే గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు దుర్భాలాడి గొడవకు దిగుతున్నారని, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ పరిశీలించి న్యాయం చేస్తామన్నారని తెలిపారు. గ్రామస్తులు నిర్మలమ్మ, క్రాంతికుమార్, వల్లెమ్మ, రెడ్డమ్మ, సిద్ధమ్మ, పొట్టెమ్మ పాల్గొన్నారు.

సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అవసరమా..

జిల్లా సహ అధ్యక్షుడు గిరిబాబు యాదవ్

ప్రజాశక్తి- యాదమరి: ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకి టెట్ అవసరమా అనే దానిపై ఏపీటీఎఫ్ యాదమరి మండల అధ్యక్షుడు రేగంటి దేవానంద్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులను కలిసి టెట్‌పై అభిప్రాయ సేకరణ చేస్తే పూర్తిస్థాయిలో (100 శాతం) వ్యతిరేకించినట్లు దేవానంద్ తెలిపారు. 20, 25 నుండి దాదాపు 30 సంవత్సరాలుగా అనుభవంతో చక్కగా విద్యాబోధన చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తూ ఉంటే ఉన్నఫలంగా ఉపాధ్యాయులు నెత్తిన టెట్ పిడుగు వేయడం వారి నైపుణ్యాలను కించపరచడమే అని, ఇది మంచి సాంప్రదాయం కాదని, కావున ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోని, టెట్‌ను సర్వీసు ఉపాధ్యాయులుకు మినహాయింపు ఇవ్వాలని లేని పక్షంలో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తుపాను హెచ్చరికల నేపథ్యంలో చిత్తూరు నీవా నది పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు చిత్తూరు టూటౌన్ సీఐ నెట్టికంటయ్య పోలీసు శాఖ నుంచి ముందస్తు హెచ్చరిక జారీ చేశారు. రాబోయే నాలుగు రోజులలో తుఫాను ప్రభావం కారణంగా నీవా నది నీటిమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ఫలితంగా నది పొంగిపొర్లి ఇరువైపులా ఉన్న నివాస ప్రాంతాలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏ క్షణమైనా నీరు ఇళ్లలోకి ప్రవహించే అవకాశముందని, ముంపు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఉండవచ్చునని గమనించి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అరగొండ వద్ద పులి సంచారం

ప్రజాశక్తి- తవణంపల్లి: మండలంలోని అరగొండ కామాలూరు మార్గంలో పులి సంచరిస్తుందన్న సమాచారం వచ్చిందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మార్వో సుధాకర్ హెచ్చరించారు. విషయాన్ని పంచాయతీ సర్పంచ్ సమక్షంలో ప్రజలకు దండోర వేయించారు. రాత్రిపూట సమయాల్లో ఆ దారిలో అత్యవసరమైతేనే ప్రయాణించాలని, గుంపులుగా వెళ్లాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు పులి కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అటవీశాఖ సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం: ఆర్కేరోజా



ప్రజాశక్తి- విజయపురం (నగరి): మీ సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం తన నివాస కార్యాలయం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. నగరి మున్సిపల్, రూరల్ మండలం, వడమాలపేట మండల నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆ సేవలు నిలిచిపోయాయన్నారు. సూపర్ సిక్స్ సూపర్ ఫట్ అయ్యిందన్నారు. గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. మెడికల్ కళాశాలల పీపీపీని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాహుల్‌రాజారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

సోమల: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28న పుంగనూరులో నియోజకవర్గస్థాయిలో నిర్వహించే వైఎస్ఆర్‌సీపీ 'ప్రజా ఉద్యమం' ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను శనివారం సోమల మండల కేంద్రంలో వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈర్యాలీని విజయవంతం చేయాలిని కోరారు. కార్యక్రమంలో నాయకులు అమాస మోహన్, ప్రభాకర్, వాసు దేవయ్య, సాంబయ్య, వెంకటరమణ, శివ, శ్రీకాంత్, నాగభూషణం రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE CHITTOOR
I.A.NO. 233 OF 2024
O.S.NO. 635 OF 2018

Between:
V. Madhukumar and another ...Petitioners/ Plaintiffs.
And
Smt. Sampoornamma and 5 others ...Respondents/Defendants
To
NOTICE TO THE 1, 2, 3, 4, 5 AND 6TH RESPONDENTS / DEFENDANTS.
1. Smt. Sampoornamma, W/o Munirathnam Reddy, Hindu, aged about 80 years, dependant,
2. S. Jyothi, W/o late Viswanatha Reddy, Hindu, aged about 50 years, housewife,
3. S. Sanath Kumar, S/o Viswanatha Reddy, Hindu, aged about 30 years, private employee,
4. S. Madhan, S/o Viswanatha Reddy, Hindu, aged about 27 years, private employee,
5. S. Mallikarjuna Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 51 years, Farmer,
6. S. Ramalinga Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 47 years, working as a Police Constable.
The above said 1,2,3, 4, 5 and 6th Respondents/Defendants residing at: Thalapulapalle Village and Post, Puthalapattu Mandal, Chittoor District. A.P.
Sir, Please take the notice that the petitioner/ plaintiff filed in the above **I.A.No. 233 of 2024 in O.S.No. 635 of 2018** against you and to add the parties about yourself in **I.A.No. 233 of 2024 in O.S.No. 635 of 2018** of the 1st Addl.Junior Civil Judge, Chittoor and the said petition/suit posted on **16-11-2025 at about 10-30 a.m.** for your appearance either in person or through your Advocate in the above said court on the above said date if youare failed to appear on that day the matter will be decided in your absence.

Sd/- **S.SUBRAMANYAM REDDY**
Advocate for Petitioner/Plaintiff
Place: Chittoor, Date: 25.10.2025

IN THE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE CHITTOOR
I.A.NO. 234 OF 2024
O.S.NO. 635 OF 2018

Between:
V. Madhukumar and another ...Petitioners/ Plaintiffs.
And
Smt. Sampoornamma and 5 others ...Respondents/Defendants
To
NOTICE TO THE 1, 2, 3, 4, 5 AND 6TH RESPONDENTS / DEFENDANTS.
1. Smt. Sampoornamma, W/o Munirathnam Reddy, Hindu, aged about 80 years, dependant,
2. S. Jyothi, W/o late Viswanatha Reddy, Hindu, aged about 50 years, housewife,
3. S. Sanath Kumar, S/o Viswanatha Reddy, Hindu, aged about 30 years, private employee,
4. S. Madhan, S/o Viswanatha Reddy, Hindu, aged about 27 years, private employee,
5. S. Mallikarjuna Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 51 years, Farmer,
6. S. Ramalinga Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 47 years, working as a Police Constable.
The above said 1,2,3, 4, 5 and 6th Respondents/Defendants residing at: Thalapulapalle Village and Post, Puthalapattu Mandal, Chittoor District. A.P.
Sir, Please take the notice that the petitioner/ plaintiff filed in the above **I.A.No. 234 of 2024 in O.S.No. 635 of 2018** against you and to add the parties about yourself in **I.A.No. 234 of 2024 in O.S.No. 635 of 2018** of the 1st Addl.Junior Civil Judge, Chittoor and the said petition/suit posted on **16-11-2025 at about 10-30 a.m.** for your appearance either in person or through your Advocate in the above said court on the above said date if youare failed to appear on that day the matter will be decided in your absence.

Sd/- **S.SUBRAMANYAM REDDY**
Advocate for Petitioner/Plaintiff
Place: Chittoor, Date: 25.10.2025

IN THE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE CHITTOOR
I.A.NO. 235 OF 2024
O.S.NO. 635 OF 2018

Between:
V. Madhukumar and another ...Petitioners/ Plaintiffs.
And
Smt. Sampoornamma and 5 others ...Respondents/Defendants
To
NOTICE TO THE 1, 2, 3, 4, 5 AND 6TH RESPONDENTS / DEFENDANTS.
1. Smt. Sampoornamma, W/o Munirathnam Reddy, Hindu, aged about 80 years, dependant,
2. S. Jyothi, W/o late Viswanatha Reddy, Hindu, aged about 50 years, housewife,
3. S. Sanath Kumar, S/o Viswanatha Reddy, Hindu, aged about 30 years, private employee,
4. S. Madhan, S/o Viswanatha Reddy, Hindu, aged about 27 years, private employee,
5. S. Mallikarjuna Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 51 years, Farmer,
6. S. Ramalinga Reddy, S/o Munirathnam Reddy, Hindu, aged about 47 years, working as a Police Constable.
The above said 1,2,3, 4, 5 and 6th Respondents/Defendants residing at: Thalapulapalle Village and Post, Puthalapattu Mandal, Chittoor District. A.P.
Sir, Please take the notice that the petitioner/ plaintiff filed in the above **I.A.No. 235 of 2024 in O.S.No. 635 of 2018** against you and to add the parties about yourself in **I.A.No. 235 of 2024 in O.S.No. 635 of 2018** of the 1st Addl.Junior Civil Judge, Chittoor and the said petition/suit posted on **16-11-2025 at about 10-30 a.m.** for your appearance either in person or through your Advocate in the above said court on the above said date if youare failed to appear on that day the matter will be decided in your absence.

Sd/- **S.SUBRAMANYAM REDDY**
Advocate for Petitioner/Plaintiff
Place: Chittoor, Date: 25.10.2025

IN THE COURT OF THE 1ST ADDL., CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
O.S.No.524 OF 2024

Between:
T.Chinnamma and others ..Plaintiffs.
And:
T.Bindu and others ...Defendants.
SUIT SUMMONS TO THE DEFENDANT NOS.1 AND 2
To
1. T.Bindu, D/o late T. Devarajulu Naidu, R/at Dasarapalli Village, Keenatampalli Post, Yadamari Mandal, Chittoor District **(D1)**
2. T.Navin, S/o late T. Devarajulu Naidu, R/at Dasarapalli Village, Keenatampalli Post, Yadamari Mandal, Chittoor District **(D2)**

Please take summons that the above suit **O.S.No. 524 of 2024** filed by the plaintiffs against both of you and another for division of the item No. 1 of the suit properties into 3 equal shares and to allot **1/3rd** share each to the plaintiffs No.2 and 3 and allot **1/3rd** share to the 3rd defendant and put them in separate possession of the same and also for division of the item Nos. 2 to 4 of the suit properties into 9 equal shares and allot **1/9th** share to the 1st plaintiff and allot 4/9th shares each to the plaintiffs No.2 and 3 and put them in separate possession of the same and for cancelling the Regd. sale deed No.1093/2023 dt. 27-04-2023 by the ASJ court, Chittoor in an E.P proceedings, in favour of the Defendant No.3 relating to the Item No.1 of the suit properties, as illegal and null and void to the extent of Plaintiffs' half share and for costs of the suit.The said suit stands posted to **11.11.2025** for your appearance before the above said Hon'ble Court. Please attend before the above said Court on **11.11.2025 at 10-30 a.m**. either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte.

Sd/- **C.SURESH REDDY**
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 25.10.2025